
మోతీనగర్ మీ సేవా కేంద్రం వద్ద దరఖాస్తుదారులు


మోతీనగర్ వార్డు కార్యాలయం వద్ద దరఖాస్తులను అందించడానికి వచ్చిన ప్రజలు


ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

ప్రజాపాలనకు విశేష స్పందన

- కేంద్రాలకు భారీగా వచ్చిన జనం
- పలు పథకాలకు దరఖాస్తు చేసుకున్న ప్రజలు

కూకట్‌పల్లి నియోజకవర్గంలో ప్రజాపాలన కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ప్రజల పెద్ద ఎత్తున తరలి వచ్చి ప్రభుత్వ పథాకాలకు దరఖాస్తు చేసుకున్నారు. దరఖాస్తులు అందని వారు జిరాక్స్ సెంటర్‌లో దరఖాస్తులను తీసుకోవాలని అధికారులు చెప్పారు. అభయ హస్తం ఫారంకు రూ.20, రేషన్ కార్డు ఫారంకు రూ.10 తీసుకున్నారు. దీంతో ఆయా జిరాక్స్ సెంటర్లు ప్రజలతో కిక్కిరిసిపోయాయి. ఆయా కేంద్రాల వద్ద దరఖాస్తు నింపడానికి ఎవరూ లేకపోవటంతో పలువురు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

– మూసాపేట



ప్రగతినగర్ కమ్యూనిటీహాల్‌లో దరఖాస్తు చేసుకోవడానికి వచ్చిన పరిసర కాలనీల ప్రజలు

మూసాపేట: మూసాపేటలో ప్రజాపాలనకు మొదటి రోజు ప్రజలు అధిక సంఖ్యలో ఆయా కేంద్రాలకు తరలి వచ్చారు. మూసాపేట వార్డు కార్యాలయం, భరత్‌నగర్ రాయలసీమ గ్రౌండ్, పోచమ్మ ఆలయం, ప్రగతినగర్ కమ్యూనిటి హాలు, కై త్లాపూర్‌లో ఆరు పథకాల ఫారంలను అధికారులు స్వీకరించారు. మొదటి రోజు కావడంతో ఉదయం 8 గంటలకే కేంద్రాలకు ప్రజలు చేరుకొని దరఖాస్తులు నింపుతూ కనిపించారు. సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తులు స్వీకరించారు. మూసాపేటలోని పలు సెంటర్స్‌లో 250 దరఖాస్తులు మాత్రమే అందజేశారు.

ప్రజలు ఇబ్బందులు పడకుండా చూసుకోవాలి

టీపీసీసీ కార్యదర్శి యాదగిరి

ఓల్డ్ బోయిన్‌పల్లి: అభయ హస్తం పథకాల కోసం దరాఖాస్తు చేసుకునేందుకు ఏర్పాటు చేసిన కేంద్రాలను డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జునయాదవ్‌తో కలసి టీపీసీసీ కార్యదర్శి దండుగుల యాదగిరి సందర్శించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూశారు. దరఖాస్తు ఫారాలను అవసరమైన వారికి అందించి సెంటర్లలో దరఖాస్తు చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ పేదల అభ్యున్నతికి ఆరు గ్యారంటీల పథకాలను అమలు చేస్తున్నారని చెప్పారు. ప్రజలు ఇబ్బందులు పడకుండా నాయకులు, కార్యకర్తలు చూసుకోవాలని కోరారు.

కేంద్రాల వద్ద దరఖాస్తుదారుల హడావుడి

మోతీనగర్: ప్రజాపాలన కార్యక్రమం గురువారం అల్లాపూర్ డివిజన్‌లోని పలు కేంద్రాల్లో ప్రారంభించారు. దరఖాస్తుదారులుకు ఆరు గ్యారంటీ పథకాలకు దరఖాస్తు చేసుకోవటానికి ఉదయం నుంచే కేంద్రాలను చేరుకున్నారు. ప్రజల అందజేసిన దరఖాస్తులను అధికారులు స్వీకరించారు. ఆరు గ్యారెంటీలను ఒకే దరఖాస్తులో పొందుపరచటంతో కొంతమంది అయోమయానికి గురయ్యారు.

◆ **ఫారమ్‌కు రూ.50–100 తీసుకున్న వైనం..**

దరఖాస్తు ఫారాలు అందరికి అందకపోవటంతో మోతీనగర్ మీ సేవ కేంద్రం వద్ద రూ.50–100 వరకు విక్రయించటంతో దరఖాస్తుదారులు ఆవేదన వ్యక్తం చేశారు. అదే విధంగా దరఖాస్తును నింపడానికి రూ.30–50 వసూలు చేశారని పేర్కొన్నారు.

◆ **కేంద్రాలను పరిశీలించిన కార్పొరేటర్లు**

అల్లాపూర్ డివిజన్‌లో బ్యాంక్‌కాలనీ, హరినగర్, సర్దార్‌నగర్, రామారావునగర్‌లలో కేంద్రాలను ఏర్పాటు చేయటంతో ఆయా కేంద్రాలను అల్లాపూర్ కార్పొరేటర్ సబిహా బేగం పరిశీలించారు.

◆ మూసాపేట డివిజన్‌లోని మోతీనగర్ పాండురంగనగర్‌లో ఏర్పాటు చేసిన ప్రజా పాలన దరఖాస్తు కేంద్రాలను కార్పొరేటర్ మహేందర్ సందర్శించి దరఖాస్తుదారులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను కోరారు.

◆ పాండురంగానగర్‌లో ఏర్పాటు చేసిన ప్రజాపాలన దరఖాస్తు కేంద్రాన్ని హ్యాండ్లూమ్ టెక్స్‌టైల్ డైరెక్టర్ అలుగు వర్షిని సందర్శించారు. అక్కడి వసతులను పరిశీలించి దరఖాస్తుదారులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాటుల చేయాలని అధికారులను ఆదేశించారు. ఆమె వెంట జోనల్ కమిషనర్ వి.మమత, డిప్యూటీ కమిషనర్ రమేష్ ఉన్నారు.

బాలానగర్, ఫతేనగర్ డివిజన్లలో...

బాలానగర్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలనకు బాలానగర్, ఫతేనగర్ డివిజన్‌లలో నిర్వహించిన కేంద్రాలకు ప్రజలు క్యూ కట్టారు. బాలానగర్ డివిజన్ పరిధిలో రాజు కాలనీ, చరబండ రాజు కాలనీ, శ్రీశ్రీ నగర్, ఫిరోజ్‌గూడలో ప్రజాపాలన కేంద్రాలకు ప్రజలు క్యూ కట్టారు. కూకట్‌పల్లి సర్కిల్ ప్రజాపాలన ప్రత్యేక అధికారి శంకరయ్య శ్రీశ్రీనగర్‌లోని దరఖాస్తుదారులతో మాట్లాడారు. అదే విధంగా ఫతేనగర్‌లో భగత్‌సింగ్‌నగర్, వార్డు కార్యాలయం, ఇందిరా గాంధీ పురం , భరత్ నగర్‌లలో ప్రజా పాలన కేంద్రాల్లో దరఖాస్తు చేసుకునేందుకు పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చారు. ప్రజలు ఇబ్బందులు పడకుండా మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేశారు. ఆరోగ్య శాఖ స్టాల్‌ను ఏర్పాటు చేసింది.


మూసాపేట వార్డు కార్యాలయంలో అధికారులకు దరఖాస్తు పత్రాలను అందజేస్తున్న ప్రజలు

ప్రజాపాలనను సద్వినియోగం చేసుకోవాలి

- ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ
- డివిజన్‌కు నాలుగు కౌంటర్లు ఏర్పాటు చేశాం

ఆల్విన్‌కాలనీ: ఆల్విన్‌కాలనీ డివిజన్ దత్తాత్రేయ కాలనీ, ఆల్విన్‌కాలనీ ఫేజ్–2 కమ్యూనిటీహాల్‌లో ఏర్పాటు చేసిన ప్రజా పాలన కేంద్రాన్ని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, రంగారెడ్డి జిల్లా డీఎం డబ్ల్యూ అధికారి నవీన్‌రెడ్డి, గౌరవ ప్రాజెక్టు ఆఫీసర్ ఇంద్రసేన, కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్‌గౌడ్, మాధవరం రోజాదేవి రంగారావులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ... తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా పాలన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతి డివిజన్‌కు నాలుగు కౌంటర్లు ఏర్పాటు చేశామని తెలిపారు. స్త్రీ, పురుషులకు ప్రత్యేక కౌంటర్లు ఉన్నాయని పేర్కొన్నారు.

◆ రద్దీని దృష్టిలో పెట్టుకుని మరింత సమయాన్ని పొడిగించాలన్నారు. దరఖాస్తుదారులు ఆధార్‌కార్డు జిరాక్స్, తెల్లరేషన్ కార్డు జిరాక్స్, ఒక పాస్‌పోర్టు సైజ్ ఫొటోను అందజేయాలన్నారు. జనవరి 6వ వరకు దరఖాస్తులను స్వీకరిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ అధికారులు శ్రావణి, ఝాన్సీ, సమాఖ్య ఆర్‌పీలు, నాయకులు దొడ్ల రామకృష్ణగౌడ్, అనిల్‌రెడ్డి, పాండుగౌడ్, కాశీనాథ్ యాదవ్, చిన్నోళ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఒక్క రూపాయి చెల్లించాల్సిన అవసరం లేదు

కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావు

భాగ్యనగర్‌కాలనీ: హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని రాంనరేష్‌నగర్ కమ్యూనిటీహాల్, సమతానగర్ వార్డు కార్యాలయం, హెచ్‌ఎంటీహిల్స్ కమ్యూనిటీ హాల్‌లో, హెచ్‌ఎంటీ శాతవాహననగర్ కమ్యూనిటీహాల్‌లో దరఖాస్తు స్వీకరణ కౌంటర్లను ఏర్పాటు చేశారు. దరఖాస్తు స్వీకరణ విధానాన్ని గురువారం కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దరఖాస్తులను అధికారులే ఉచితంగా అందజేస్తారన్నారు. ఎవరికీ ఒక్క రూపాయి చెల్లించాల్సిన అవసరం లేదని తెలిపారు. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. రాజకీయాలకు అతీతంగా లబ్ధిదారులను ఎంపిక చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ అధికారులు శ్రీవాస్తవ్, రాజీవ్, ప్రశాంతి, స్వాతి, సిబ్బంది పాల్గొన్నారు.


హైదర్‌నగర్ డివిజన్‌లోని ప్రజాపాలన కేందాన్ని పరిశీలిస్తున్న కార్పొరేటర్ నార్నే


అల్లాపూర్ వార్డు కార్యాలయంలో కార్పొరేటర్ సబిహా బేగం తదితరులు


మహిళలతో కలసి దరఖాస్తు అందజేస్తున్న కాంగ్రెస్ నేత యాదగిరి

దరఖాస్తు ఫారాలను ప్రజలకు అందుబాటులో ఉంచాలి

కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్

ఓల్డ్ బోయిన్‌పల్లి: పథకాలకు సంబంధించిన దరఖాస్తు దరఖాస్తు ఫారాలను ప్రజలకు అందుబాటులో ఉంచాలని కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ అధికారులకు సూచించారు. గురువారం మొదటి రోజు కావడంతో ప్రజలు పెద్ద ఎత్తున దరఖాస్తు కేంద్రాలకు వచ్చి పత్రాలు అందజేశారు. దరఖాస్తు ఫారాలు సరిపోకపోవడంతో జనం మీ–సేవ సెంటర్లకు ఎగబడ్డారని ఇది అధికారుల తప్పిదమేనని అన్నారు.

ఫారాలకు డబ్బులు వసూలు చేయొద్దు..

మీ–సేవ సెంటర్ల నిర్వాహకులు దరఖాస్తు ఫారాలను రూ. 50 నుంచి రూ. 100 వరకు అమ్ముకోవడం గమనించిన ఆయన మీ సేవ సెంటర్ల యాజమానులకు ఫారాలకు డబ్బులు వసూళ్ల చేయొవద్దని చెప్పారు. దరఖాస్తు ఫారాలను తక్షణమే ప్రజలకు అందుబాటులో ఉంచాలని ఉప కమిషనర్‌కు ఫోన్ చేసి చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు మేకల హరినాథ్, కర్రె జంగయ్య, మన్నె ఉదయ్‌యాదవ్, బుర్రి యాదగిరి, పిట్ల రాజు, చారి, పోచయ్య, గణేష్ అశోక్, శ్రీనివాస్‌రెడ్డి, చందుయాదవ్ తదితరులు పాల్గొన్నారు.


సెంటర్లలో ప్రజలకు దరఖాస్తు ఫారాలు అందుబాటులో ఉంచాలని అధికారులకు సూచిస్తున్న కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్


మూసాపేట వార్డు కార్యాలయం వద్ద బోర్డాలు దిమ్మెపై ఫారం నింపుతున్న మహిళలు



మూసాపేటలో కిక్కిరిసిన ఓ జిరాక్స్ సెంటర్


దరఖాస్తు ఫారంను నింపుతున్న యువతులు


శ్రీశ్రీనగర్‌లో ప్రజాపాలన కేంద్రాన్ని పరిశీలిస్తున్న ప్రత్యేక అధికారి శంకరయ్య

ఘనంగా కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం

కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పార్టీ శ్రేణులు ఘనంగా జరుపుకున్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో కాంగ్రెస్ నాయకులు జెండాలు ఆవిష్కరించి వేడుకలు నిర్వహించారు. కూకట్‌పల్లి నియోజకవర్గ ఇన్‌చార్జ్ బండి రమేష్, జిల్లా అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో పలు డివిజన్లలో పార్టీ జెండాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు డా.సత్యం శ్రీరంగం,గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, పుష్పారెడ్డి, నాగిరెడ్డి, ఎర్ల మోహన్‌రెడ్డి, ఎండీ మొయిజ్, కృష్ణరాజ్‌పుత్, మధుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

– కూకట్‌పల్లి జోన్ బృందం


భారీ కేక్‌ను కట్ చేస్తున్న కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బండి రమేష్, నాయకులు


టెంపుల్ బస్‌స్టాండ్‌లో జరిగిన ఆవిర్భావ వేడుకల్లో నాయకులు


కాంగ్రెస్ జెండాను ఆవిష్కరిస్తున్న టీపీసీసీ కార్యదర్శి దండుగుల యాదగిరి

అభినందనలు


తేజస్, శ్రీకృష్ణలను అభినందిస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్‌పల్లి: కూకట్‌పల్లి నియోజకవర్గానికి చెందిన బేగంపేట హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ విద్యార్థి తేజస్ రాష్ట్ర స్థాయిలో విజేతగా నిలిచి గోల్డ్ మెడల్ సాధించి జాతీయ స్థాయిలో అర్హత సాధించాడు. అదే విధంగా హెచ్‌పీఎల్ స్కూల్ విద్యార్థి శ్రీకృష్ణ యోగాలో సీబీఎస్‌పీ తమిళనాడులో నిర్వహించిన పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించి జాతీయ స్థాయిలోకి పోటీలకు అర్హత సాధించాడు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణారావు వారిని గురువారం అభినందించి సత్కరించారు.

రోగులకు దుప్పట్ల పంపిణీ


నిమ్స్ డైరెక్టర్ బీరప్పకు దుప్పట్లను అందజేస్తున్న టైటాన్ క్లబ్ అధ్యక్షురాలు నిర్మల

మోతీనగర్: నిరుపేదలకు సహాయం చేస్తే భగవంతుడికి సేవ చేసినట్లే అని లయన్స్ క్లబ్ హైదరాబాద్ టైటాన్ క్లబ్ అధ్యక్షురాలు నిర్మల పేర్కొన్నారు. గురువారం ఆమె నిమ్స్ ఆస్పత్రిలోని ఎమర్జెన్సీ వార్డులో చికిత్స పొందుతున్న రోగులకు అవసరమైన దుప్పట్లను నిమ్స్ డైరెక్టర్ బీరప్పకు అందజేశారు. ఈ సందర్భంగా బీరప్ప మాట్లాడుతూ... ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడంలోనే జీవితానికి సార్థకత అన్నారు. పేదలకు సాయం చేయటంలో ఆనందం, సంతోషం కలుగుతుందని అన్నారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతినిధులు కమల్ కిషోర్ అగర్వాల్, పి. శ్రీనివాస్, అరవింద్, ధారాసింగ్, శంకర్రావు, పి. సతీష్ తదితరులు పాల్గొన్నారు.

సురేష్‌బాబుకు డాక్టరేట్

కూకట్‌పల్లి: కూకట్‌పల్లిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకుడు డా. పి. సురేష్ బాబుకు ఓయూ వృక్షశాస్త్ర విభాగంలో డాక్టరేట్ ప్రదానం చేసింది. 'లెపిడగతిస్ క్రిస్టాటా''(ముళ్లబంతి) మొక్క కేన్సర్‌ను తగ్గించటంలో ఏ విధంగా ఉపయోగపడుతుంది... కేన్సర్ కారక కణాలను ఏ విధంగా నిరోధిస్తుంది... కేన్సర్ వ్యాధి చికిత్సలో ఏ విధంగా దోహదపడుతుంది'అనే అంశాలపై పరిశోధన చేశారు. ఈ మేరకు ఆయనను ఓయూ వృక్షశాస్త్ర విభాగం డాక్టరేట్ ప్రదానం చేసింది. ఈ సందర్భంగా గురువారం కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు అభినందనలు తెలిపి సత్కరించారు.

భక్తిశ్రద్ధలతో మండల పూజ

మూసాపేట: భరత్‌నగర్‌కాలనీలో అయ్యప్పస్వామి దేవస్థానంలో 33వ మండల పూజ మహోత్సవం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన స్వామివారి ఊరేగింపులో మూసాపేట మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్‌కుమార్ పాల్గొన్నారు. అనంతరం దేవస్థానంలో నిర్వహించిన వేలంలో పాల్గొ రూ.2.07లక్షలకు కనకాభిషేకాన్ని సొంతం చేసుకున్నారు.

పేదలు, కార్మికుల పక్షపాతి పీజేఆర్

- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు
- పి.జనార్దన్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన వివిధ పార్టీల నాయకులు


మూసాపేట గూడ్స్ షెడ్‌రోడ్‌లో పీజేఆర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే


హస్మత్‌పేట చౌరస్తాలో...

మూసాపేట: పీజేఆర్ వర్ధంతి కార్యక్రమాన్ని పీజేఆర్ ఫౌండేషన్ కూకట్‌పల్లి నియోజకవర్గ అధ్యక్షుడు కర్క నాగరాజు ఆధ్వర్యంలో గురువారం మూసాపేట గూడ్స్ షెడ్‌రోడ్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు విచ్చేసి పీజేఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... కార్మికుల పక్షపాతిగా, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ స్వపక్షమైనా విపక్షమైనా ప్రభుత్వంతో అలుపెరగని పోరాటం చేసిన ప్రజా నాయకుడు పి. జనార్దన్‌రెడ్డి అని కొనియాడారు. అసెంబ్లీలో తెలంగాణ ప్రాంతానికి సంబంధించిన సమస్యలను సభ దృష్టికి తెచ్చిన గొప్ప నాయకుడన్నారు.

◆ పార్టీల కతీతంతగా పీజేఆర్‌ని అందరూ ఇష్టపడతారని తెలిపారు. హైదరాబాద్ మహానగరంలో పేదలకు ఇళ్ల పట్టాలను ఇప్పించిన ఘనత పీజేఆర్‌దేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీలకు సంబంధించిన నాయకులు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగెస్ ఇన్‌చార్జి బండి రమేష్, బీజేపీ నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావు, బాలాజీనగర్ కార్పొరేటర్ శిరీష బాబురావు, బాబూరావు, కర్ర పెంటయ్య, తూము శ్రీనివాసరావు, సతీష్ అరోరా, అంబటి శ్రీనివాస్, కర్క స్వామి, కర్ర దాకయ్య పాల్గొన్నారు.

యువకుడి ఆత్మహత్య

బాలానగర్: ఆర్థిక ఇబ్బందులు తాళలేక యువకుడు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన బాలానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... 6 నెలల క్రితం వినాయకనగర్‌కు వచ్చిన సోమానాథ్ దంపతులు ఒక అద్దె ఇంటిలో నివాసం ఉంటున్నారు. వీరు మహారాష్ట్ర, కర్ణాటక ప్రాంతానికి చెందిన వారిగా పోలీసులు అనుమానిస్తున్నారు. సోమనాథ్ ఆర్థిక ఇబ్బందులు తాళలేక ఆత్మహత్య చేసుకుంటున్నట్లు సూసైడ్ లెటర్ రాసి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి వచ్చి ఆధారాలు సేకరించి కేసు నమోదు చేశారు.

బీపీఎస్‌సీలో 'మనూ' విద్యార్థుల ప్రతిభ

రాయదుర్గం: బిహార్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(బీపీఎస్‌సీ) టీచర్ రిక్రూట్‌మెంట్ ఎగ్జామ్ (టీఆర్ఈ)లో మౌలానా ఆజాద్ జాతీయ ఉర్దూ విశ్వవిద్యాలయంలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ విద్యార్థులు సత్తా చాటారని స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ డీన్ ప్రొఫెసర్ ఎం వనజ తెలిపారు. ఒకేసారి ఈ విభాగానికి చెందిన 180 మందికి పైగా విద్యార్థులు పీహెచ్‌డీ, ఉర్దూ, గణితం, సైన్స్, సోషల్ స్టడీస్, లాంగ్వేజెస్ వంటి సబ్జెక్టులలో టీచింగ్ పోస్టులకు అర్హత సాధించినట్లు పేర్కొన్నారు. సీనియర్ సెకండరీలో ఉర్దూ సబ్జెక్టుకు మహ్మద్ షాహిద్‌రజా ప్రథమ స్థానం సాధించారన్నారు. టీచింగ్ ఫ్యాకల్టీ విద్యార్థులను అభినందించారు.

PUBLIC NOTICE

THE GENERAL PUBLIC is hereby informed that my client's intending to purchase the below mentioned schedule of property from its owner Mohammed Abdul Rahman S/o Mohammed Abdul Razzaq, through General Power of Attorney with Sale Power to his sister Smt Safiya Begum D/o Sri Mohammed Abdul Razzaq W/o Laiq Ahmed vide Document No 5603 of 2022 Dt:06-12-2022 through SRO Balanagar and the above said owner purchased property from V.Manohar S/o Antaiah along with 4 others by sale deed Dated: 28-06-1981 registered with SRO Ranga Reddy through document's No-3019/1981, Book -1

If anybody is having objections, claims, interest, dispute for the above intended sale transaction, he/she/they may contact the undersigned with the documentary proof substantiating his/her/their objections/claims/details of disputes within fourteen (14) days from the date of this publication, failing which, my client will proceed to complete the sale transaction with the above said owner through his GPA holder as if there are no third party claim/objection/dispute in respect of the schedule property and thereafter no claims/ Objections/disputes will be entertained.

SCHEDULE OF PROPERTIES

All that the Residential house No.12-2-98 (PTI No.11412002566) along with a build-up area 200 square feet along with admeasuring 340 S.Q Yards or 286.88 Sq.meters on plot No's.23, in survey No.36/1, situated at Moosapet village , Kukatpally Mandal, Medchal- Malkajgiri District, Hyderabad Telangana. Bounded as follows: North: Neighbor Land and house, South :72'6' S.C.R 9 (acquired road), East: Plot No.24, West: Plot no.21 and 22

Sd/- CH. VINOD, ADVOCATE
Off: 102/9&10, LIG, Phase - 4, KPHB Colony, JNTU, Hyderabad - 500 085, Mobile: 9966557018, E-mail: chilaka.vinod@gmail.com